# సొరాబు

## స్వతంత్ర పద్య కావ్యం



శేషేంద్ర

# సొరాబు

## స్వతంత్ర పద్య కావ్యం

## 1947-48

---

## గుంటూరు శేషేంద్ర శర్మ

---

పుట్టిన ఊరు నెల్లూరు జిల్లా ఉదయగిరి తాలూకా నాగరాజుపాడు. గుంటూరు ఎ.సి. కాలేజీ నుంచి పట్టభద్రులు. మద్రాసు లా కాలేజీ నుంచి 'లా' డిగ్రీ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మున్సిపల్ కమీషనరుగా పనిచేసి, పదవీ విరమణ వేశారు. నా దేశం – నా ప్రజలు, మండే సూర్యుడు, గొరిల్లా, సముద్రం నా పేరు, కవిసేన మేనిఫెస్టో, రక్తరేఖ, స్వర్ణహంస, కాలరేఖ, షోడశి, ఆధునిక మహాభారతం, జనవంశమ్ ప్రధాన రచనలు. భారత ప్రభుత్వ 'రాష్ట్రేంద్రు' బిరుదం, కలకత్తా రాష్ట్రీయ హిందీ అకాడమీ అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు ముఖ్య పురస్కారాలు.

కవిత్వంలో, సాహిత్య విమర్శలో విలక్షణులు.
ప్రపంచ సాహిత్యం మీద, భారతీయ సాహిత్యం మీద సాధికారిక పరిచయం.
సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషల్లో పండితులు,
వచన కవిత్వం, పద్యరచన – రెండింట సమాన ప్రతిభావంతులు,
ఆధునిక కవిత్వంలో విలక్షణ ఊహాశాలిత ఈయన ప్రత్యేకత.
వచన కవిత్వానికి ఒక కొత్త వాకిలి తెరిచిన స్వతంత్రులు.
బహిరంతర ప్రకృతులకు తమ రచన ద్వారా వ్యాఖ్యానం పలికిన దార్శనిక కవి.
ఒకానొక శైలీ నిర్మాత.

**యువ నుంచి యువ దాకా (కవితాసంకలనం)**

**అ.జో. - వి. భో. ప్రచురణలు 1999**

– – –

Seshendra : *Visionary Poet of the millennium*
*http://seshendrasharma.weebly.com*

– – –


Gunturu Seshendra Sharma
Memorial Trust
Hyderabad India

**సౌరాబు**

పద్యకావ్యం

**తొలిముద్రణ :** 1954 జయవసంతం
శ్రీ చెఱకుబాడ వెంకటరత్నం గారు
కొండెవరం, తూ.గో.జిల్లా
**రెండవ ముద్రణ :** నవంబర్ 1995
ebook : 2014

copyright : Saatyaki s/o Seshendra Sharma
saatyaki@gmail.com

Price : 100/-

**ప్రతులకు :**

1. విశాలాంధ్ర బుక్ హౌస్
   వారి అన్ని బ్రాంచీలు

2. నవోదయ బుక్ హౌస్
   ఆర్యసమాజ్ ఎదురుసందు
   కాచిగూడ, హైదరాబాదు – 27.

3. నవయుగ బక్ హౌస్
   సుల్తాన్ బజారు
   హైద్రాబాద్.

**ముద్రణ :**
సాయి లిఖిత ప్రింటర్స్
1–1–517 బి 1, న్యూబాకారం
గాంధీనగర్, హైదరాబాద్ – 500 0380
ఫోన్ : 7611413.

# ఉపోద్ఘాతము

నేనీ చిన్న కావ్యము యొక్క కథాక్రమానికి ప్రధానంగా ఆంగ్లకవి మాత్యూ ఆర్నాల్డు మీద ఆధారపడినాను. సంభాషణా సంవిధానము, పాత్ర చిత్రణము స్వకపోల కల్పితములు.

1947 వ సంవత్సరం నేను గుంటూరులో బి.ఏ. పరీక్షకు చదువుచున్నప్పుడు, రచనము ప్రారంభించి, యిందలి పూర్వభాగం పూర్తి చేశాను. తర్వాత ఒక సంవత్సరం పాటు రచన సాగలేదు. మరల ప్రారంభింపబడి ఉత్తరభాగం పూర్తి చేయబడింది.

దీనిని సాకల్యంగా చదివి యానందించిన శ్రీ వేంకట పార్వతీశ్వరకవులు, కావ్యంలోని ఘట్టానికి ముందుకథ సంగ్రహంగా చెప్పడము అవసరమని సూచించినందున, యిందలి 'యవతారిక' నిటీవల పొందుపరచాను.

రచించి, ఏడు సంవత్సరాలైనా, ఈనాటికీ చిన్న కావ్యం వెలుతురులోనికి రావడమనేది, కేవలం శ్రీ వేంకట పార్వతీశ్వర కవుల యొక్క వాత్సల్యమే కారణం. వారి యానందమే దీనికి ప్రోత్సాహం అయింది. వారి సన్నిధి కేగి వారి సాంగత్యం విభూతి ననుభవించి యానంద భరితుడనై –

వేంకట పార్వతీశ్వర కవీశ్వరులార, పినాకినీ ధునీ
పంకజ గంధ సంకలిత పాద లతాంత నితాంత భద్ర ము
ద్రాంకిత భారతాధ్వరికి, తావక దివ్య పదాంబురాశిలో
గ్రుంకిన నా కునుం గలదొకో, యరవీసము వాసి యేనియున్

సంబరమాయె నేటికి, విశంకట భారత మాధురీ ధురీ
ణంబులు, రమ్య కోకనద నాథ సనాథ విభావరీ వరీ
యంబులు, మాదు సింహనగరాంత ఝురాంతర వీచికా నికా
యంబులు గాంచి, మీ హరిహరామృతమూర్తులఁ గాంచగల్గితిన్.

అని చెప్పాను.

ఆమయగ్రస్తుడైనప్పటికీ చాలరోజులు ఈ కావ్యాన్ని సహృదయుడై చదివి అనర్ఘమైన అభిప్రాయాలిచ్చి నాపై వాత్సల్యామృతం చిలికిన శ్రీ పార్వతీశం గారి కుసుమ పేశల స్వభావ సంపద నన్ను పులకింప జేసింది. ఆ కవులు –

కమ్మని జాను తెన్గు నుడికారపు తోరపు సౌరభంబులం
జిమ్ము గులాబి కబ్బములు జేసి, సరస్వతి తోట కంద చం
దమ్ములు గుస్తరించు కవితారస మూర్తులు, వారితోడి నె
య్యమ్ములు మర్వరాని తలిరాకుల పాకలు, తేనె వాకలున్

ఇట్లు
రచయిత

## కావ్యాధ్వరము

శ్రీ రాకేందు యశశ్చిరంతన తనూ
రేఖా మయూఖాద్యు లౌ
ప్రారజ్య న్మహదాంధ్ర కావ్యసృజలుం
బ్రస్ఫార వాణీజగ
ద్ధౌరంధర్య గురు క్రియాధిషణులున్
దైవారుతన్ నాదు సం
స్కార స్ఫూర్జిత శబ్ద పీఠముల మ
త్కావ్యాధ్వరాధ్వర్యులై.

# కైమోడ్పు

కింకవి ముఖతామర సై
ణాంకుఁడు, పావిత్ర్యరాశి,నానావిధ మ
చ్ఛంకాంధకార రవి యగు
వేంకట సుబ్బాభిధాను వేమరు దలతున్.

సాహితీ సౌధంపు దేహళికడ నుండ
బిరికొల్పె లోనికి బొమ్మటంచు,
కవితా వనాన సత్కావ్యసూనము లేర్చి
మూచూడు మని కేల బిణికి యిచ్చె
ఆధ్యాత్మి కాలోచనానంద చంద్రశా
లంద్రిప్పి తలఁపుల సంద్ర మిచ్చె
నా యెద మోడునం దీయని భావాల
చిగురు మొల్లంబును సృష్టి జేసె

అతఁడు సారస్వతావసథాంతిక వన
వాటికం బ్రొద్దుపుచ్చెడు తోటమాలి
బహుళ రససాన పీన సంపన్న హృదుఁడు
మన్నమ స్సుమ విసర సంఛన్న పదుఁడు.

అతఁడు ఘనశాస్త్ర శిఖర నిష్యంద సింధు
గాహకేళీ చికీర్షాప్రకర్ష యుక్త
గంధబంధుర సింధుర ఘటల ఱేఁడు
వానికిం జోడు పండిత పటలి లేఁడు.

ఈ రూపాన ఫలించె, నేఁడఖిల సాహిత్యావనీచక్ర వి
స్ఫార ప్రాభవ వైభవాభరణ శోభా భాసురాతీవ దు
ర్వార శ్రీగురుదేవ దివ్యకరుణా ప్రాగ్భార మందాకినీ
ధారాంభస్సులు, వారి, నా హృదయ కేదారం బుదారంబుగన్.

# అభ్యర్థనము

యమునాంబులు గంగాతో
యమునం, గంబూర గందమం దొంటెడు తో
యమునం, జేజే నొడి తో
యమునం దెల్గులను గూర్చి యల్లెదఁ గైతల్.

రాలిన పూలపై జలము రాలుచు కన్నుల వా, రెడారులం
బోలిన జీవితాల కయి మూలుగు డెందము వారలంచు మీ
కేళులఁ  బెట్టినాఁడఁ దలఁ గీల్కొని మాలిమి నేలుకొందురే
లాలితిరాశినో రసికులార, మదీయ కవిత్వ కన్యకన్.

అనిశఁపు గాసికిం బొడము నగ్గలఁపున్ శ్రమవారి ధారలం
బెనిచిన నాదు కోమల కవిత్వఁపుఁ దీవియ యిన్నినాళ్ళకున్
అనిచి వెలారిచె న్వలపు నాల్గు కెలంకుల, దాని బొందగా
ననిలము గాని యా సహృదయాళి భవంబులు వీసరం బగున్.

ప్రసవ పథాలలోఁ దిరుగు భావఁపుఁగూనలు, నించు గంటుకుం
బసదన మీయఁజాలెదు సమాసములున్, మది కెంత హాయియుం
గొసరిన కొద్ది జేకురుచుఁ గొల్లగ మాదు జిలుంగు కైతలో
రసిక శిఖావతంసములు రండు కొనుండు మరంద భాండమున్.

గుబ్బంబుంబలె యానమందున హొరంగుందాల్చి, డెందాలకున్,
అబ్బాకల్ కొలుపం గటాక్షములు, మా హొర్యంగి కావ్యాంగనే
జుబ్బం జేసి రసాసవంబుఁ గడిదిం జొక్కింపఁగా, నూగవే
యుబ్బూతల్ రసికాళి మానస చయం బుయ్యాల జంపాలలై.

లలితాలంకరణోజ్జ్వలంబును రసప్రాచుర్య ధుర్యంబునున్
జలముగ్యాన సమావహెూద్భుట సమాసాధ్యంబు నౌ కావ్యపుం
గులుకుం ఘోరవిమర్శకాధమ తతుల్ గోరాడు దూరాడుచుం
గలహంసాళియ మెచ్చ నేర్చుగద గంగా భంగ సాంగత్యమున్.

చూడన్, నాయక నామధేయులు, ధనా చూడావలేప ప్రభా
వాలోకక్షయులుం, గవీశ సుకుమారైణేయ జీవాల వే
టాడన్ మానస మొప్పు వ్యాధ నిచయం బైదం యుగీనాసురుల్
నేఁడు నున్నారల నాఁడె కాదు దితిజానీకం బనేకంబుగన్.

నే నేదో విరచింపఁ బూని యిపుడే నీహార శోభా సము
ద్రానన్, లేఖినిఁబట్టితిన్, మొగిళులారా, స్వచ్ఛ తారా నివే
శానం జేరకుఁడీ విమర్శ కర కాసారంబు నారంభ మం
దే నాపై గురియింపఁ బూనకుఁడు 'వందే'యందు ముందే యిటన్.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Soraabu**

* * *